విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:17 | volume: 1 , Issue: 17 | గురువారం 14 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00

## యుద్ధం ముగియాలి: ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ: ఉక్రెయిన్ సంఘర్షణకు శాంతియుత పరిష్కారం సాధించే దిశగా భారత దేశం స్థిర మైన వైఖరిని పాటిస్తుందని ప్రధాని మోడీ ఉక్రె యిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి స్పష్టం చేశారు. ఉక్రె యిన్‌లో తాజా పరిణామాలపై ప్రధాని నరేం ద్రమోడీ, జెలెన్స్కీ సోమవారం టెలిఫోన్ ద్వారా చర్చించారు. ఈ సందర్భంగా జెలెన్స్కీ తమ దేశ పరిస్థితులు,ఇటీవల జరిగిన పరిణామాలపై మో డీతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. పుతిన్, ట్రంప్ త్వరలో భేటీ కానున్న నేపథ్యంలో ఉక్రె యిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ప్రధాని మోడీ చ ర్చించడం గమనార్హం. ఉక్రెయిన్ సంఘర్షణ ని వారించడానికి వీలైనంత త్వరలో శాంతియు త పరిష్కారం సాధించే దిశలో భారత్ స్థిరమైన వైఖ రిని అనుసరిస్తుందని సోషల్ మీడియా పోస్ట్‌లో మోడీ తెలియజేశారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంతోసహా అన్ని ముఖ్యమైన అంశాలను మోడీతో చర్చించినట్టు జెలె న్స్కీ తెలియజేశారు. రష్యాకు వ్యతిరేకంగా విధించిన ఆంక్షల గురించి మాట్లాడుతూఏ రష్యా నుంచి చమురు ఎగుమతులను పరిమితం చేయడం తప్పనిసరి అని సూచించారు.

## చైనాపై సుంకాలకు ట్రంప్ వెనకడుగు




భారత్‌పై అధిక టారిఫ్‌లను అమలు చేయడంలో అమెరికా దూకుడుగా వ్యవహరిస్తోన్న వేళ.. మన పొరుగుదేశం చైనాతో మాత్రం తలొగ్గుతోనే ఉంది. తాజాగా చైనాతో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ప్రకటిస్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. రష్యా చమురు కొనుగోలును కారణంగా చూపి భారత్‌పై ట్రంప్ ఇటీవల భారీస్థాయిలో 50 శాతం సుంకాలు విధించారు. అదే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా విషయంలో మాత్రం ట్రంప్ భిన్నవైఖరిని అవలంభించడం విశేషం. యూఎస్ తాజా నిర్ణయంతో ఇరు దేశాలు విధించుకున్న అధిక సుంకాల అమలు నిలిచిపోయింది. అధిక సుంకాల

మిగితా 7లో...

## అమరావతిలో బసవతారకం హాస్పిటల్‌కు శంకుస్థాపన



అమరావతి రాజధానిలో మరో మైలురాయి. తుళ్లూరులో బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ కొత్త అత్యాధునిక క్యాన్సర్ కేర్ క్యాంపస్ శంకుస్థాపన బుధవారం జరిగింది. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణం కోసం.. నందమూరి బాలకృష్ణ భూమి పూజ చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో నారా బ్రాహ్మిణి సహా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.. 25 ఏళ్ల సేవా వారసత్వం కలిగిన బసవతారకం సంస్థ, ఇప్పుడు రాజధాని అమరావతి విస్తరణతో అడుగులు వేసింది. అధునాతన క్యాన్సర్ కేర్ సెంటర్‌తో పాటు రెండు దశల్లో రీసెర్చ్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయనుంది.




## ఢిల్లీలో సర్‌పై సమరం: రాహుల్




న్యూఢిల్లీ: బీహార్ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) వివాదం ప్రతిపక్షాల నిరసనలతో దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం ఉద్రిక్తతకు దారితీసింది. ఇం తవరకూ విపక్షాలు కాంగ్రెస్ నాయకత్వంలో సర్‌పై పార్లమెంట్‌లో, ఆవరణలో నిరసన హోరు సాగించాయి. ఇప్పుడు ఎన్నికల సంఘం కార్యాలయం వరకూ సాగిన విపక్షాల ప్రదర్శన వేడిని రగిలించింది. నిబంధనలనకు విరుద్ధంగా ప్రతిపక్షాల మార్చ్ ఉందని పేర్కొంటూ మా ర్గమధ్యంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. బారికేడ్లు పెట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ దశ లో ప్రదర్శనకు సారధ్యం వహిస్తున్న ప్రతిపక్ష నేత రా హుల్ గాంధీని, ప్రియాంకను, మల్లిఖార్జున ఖర్గేను ఇతర విపక్ష అగ్రనేతలను పోలీసు బలగాలు అడ్డగించి అదుపులోకి తీసుకున్నాయి. రాహుల్ ఇతరులు ప్రతిఘటిస్తుండగానే వారిని పోలీసు వాహనాలలోకి ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించారు. దీనితో కార్యకర్తలు ఇతర నేతల నుంచి నిరసనలు, నినాదాలు హోరెత్తాయి. తీవ్రస్థాయి ఉత్కంఠనడుమ ఈ ఘట్టాలు చోటుచేసుకున్నాయి. పార్లమెంట్ హౌస్ నుంచి ఎన్నికల సంఘం కా ర్యాలయం వరకూ ప్రతిపక్షాలు ప్రదర్శన చేపట్టాయి. అంతకు ముందు పార్లమెంట్‌లో సర్‌కు వ్యతిరేకంగా నిరసనలు గందరగోళం మధ్య సభా కార్యక్రమాలు కుంటుతూ సాగాయి. తాము దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు బయలుదేరామని, ఇది రాజకీయ పోరు కాదని పోలీసులు నిర్బంధించిన తరువాత జీపులో రాహుల్ గాంధీ తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ పార్టీలకు అతీతంగా సాగుతుందని చెప్పారు. ఈ నిరసనలు ఆగబోవని ప్రకటించారు. ఒక వ్యక్తి ఒక ఓటు కోసం ప్రతిపక్షాలు ముందుకు వెళ్లుతాయన్నారు. తమ ప్రశ్నలకు ప్రభుత్వం కానీ ఇసి కానీ జవాబు ఇవ్వలేదు. ఎందుకంటే తమ ప్రశ్నలు నిజాయితీతో వాస్తవికతతో ఉన్నాయని రాహుల్ చెప్పారు. సత్యం ముందు వక్రీకరణలకు మాట చెల్లనేరదన్నారు. ప్రజల ఓటు హక్కు రక్షణకు తాము ఉ ద్యమిస్తున్నామని ఖర్గే చెప్పారు. బిజెపి కుట్రలను ఇండియా కూటమి వెలుగులోకి తీసుకువస్తున్నారు. ఈ దశలో వారిని ముందుగా పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు ఠాణాకు తీసుకువెళ్లారు. కొద్ది సేపటి తరువాత విడిచిపెట్టారు.

## ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు
## పౌరసత్వాన్ని నిరూపించవు



ముంబై: ఆధార్, పాన్, ఓటర్ ఐడీలు సదరు వ వ్యక్తుల పౌరసత్వాన్ని నిరూపించవని, అవి కేవలం గుర్తింపు కార్డులేనని బాంబే హైకోర్టు తేల్చిచెప్పింది.

మిగితా 7లో...

## ఓరుగల్లులో దంచికొట్టిన వాన..




వరంగల్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి దాటాక మూడున్నర గంటల పాటు వర్షం దంచికొట్టడంతో ఓరుగల్లు వణికింది.చాలా కాలనీల్లో ఇండ్లల్లోకి నడుంలోతు వరద నీరు చేరింది. రాత్రి సమయం కావడంతో ఏం చేయాలో తెలియక జనాలు తిప్పలు పడ్డారు. కరెంట్ లేకపోవడంతో తెల్లారే వరకు బాధితులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. 24 గంటలు రద్దీగా ఉండే వరంగల్ సిటీ రోడ్లపై అడుగుపెట్టలేని పరిస్థితి నెలకొంది.పలుచోట్ల కార్లు, బైకులు కొట్టుకెళ్లాయి.శివనగర్ అండర్ బ్రిడ్జి ఏరియా మునగడంతో ఖమ్మం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. వరంగల్ రెల్వే స్టేషన్ పట్టాల మీదకు భారీగా వరద నీరు చేరింది. ప్రజాప్రతినిధులు, అధికారులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. సంగెం మండలంలో 24 సెంటిమీటర్లు, ఖిలా వరంగల్ మండలంలో 15, వరంగల్‌లో 13, వర్ధన్నపేటలో 12.8, హనుమకొండ మండలంలో 11 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.**నీటమునిగిన కాలనీలు...**వరంగల్ తూర్పు ప్రాంతంలోని పలు కాలనీలు భారీ వర్షం కారణంగా నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాలైన శివనగర్, సాయి గణేశ్ కాలనీ, ఎన్‌టీఆర్ నగర్, లెనిన్ నగర్, అగర్తల చెరువు ప్రాంతం, మైసయ్య కాలనీ, ఎస్ఆర్ నగర్, గిరిప్రసాద్ కాలనీ, వివేకానంద

మిగితా 6లో...

## తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసింది

- తెలంగాణ ప్రతిపాదనను కేంద్రం పక్కన పెట్టిందన్న శ్రీధర్ బాబు...
- ఒక ఎకరా కేటాయించకపోయినా ఏపీకి ప్రాజెక్టుకు కేటాయించారన్న మంత్రి...
- కేంద్రం నిర్ణయాలు తెలంగాణకు అవమానకరంగా ఉన్నాయని వ్యాఖ్య...



సెమీకండక్టర్ ప్రాజెక్టు కేటాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శించిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణకు అవమానకరంగా ఉ న్నాయని చెప్పారు. కేంద్రం విధానాలను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లో సహించబోదని అన్నారు. ప్రపంచ పెట్టుబడిదారులకు ఇలాంటి నిర్ణయాలు ఇబ్బందికరంగా ఉంటాయని చెప్పారు. సెమీకండక్టర్ ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రైమ్ లొకేషన్ లో 10 ఎకరాల స్థలం కూడా కేటాయించిందని తెలిపారు. ఇదే ప్రాజెక్ట్ కు ఏపీ ప్రభుత్వం ఒక ఎకరా కూడా కేటాయించకపోయినా... కేంద్రం ఆ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు. రాజకీయ కోణంలో తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకు అవమానకరంగా ఉన్నాయని మండిపడ్డారు.

## ప్రజలకు హైడ్రా కమిషనర్
## కీలక సూచన



హైదరాబాద్ : భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అవసరమైతే తప్పా.. బయటకు రావద్దని హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బుధవారం సాయంత్రం నుంచి శు క్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురవనున్నాయంటూ వాతావరణ శాఖ తెలిపిందని.. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. ఎంతటి విపత్తు ఎదురైనా.. వాటిని ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని ఆయన వివరించారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు వస్తే.. ప్రజలను రక్షించేందుకు బోట్స్‌తో సహా అన్నింటిని సిద్ధం చేశామని చెప్పారు. అయితే రాత్రి సమయంలో వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉండడంతో.. ఈ రోజు రాత్రి నుంచి హైడ్రా బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాలాల కబ్జాల కారణంగానే రహదారులపైకి భారీగా వరద నీరు వస్తుందని ఆయన తెలిపారు. ఇక ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 400కి పైగా వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నాయన్నారు. అలాగే మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ఇప్పటికే సిబ్బంది ఉన్నారన్నారు. ఒక వేళ భారీ వర్షాలు కురిస్తే.. సహాయక చర్యల్లో పాల్గొనాలని యువతకి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

## ఐటీ కంపెనీలకు కీలక ఆదేశాలు

గత రెండు మూడు రోజులుగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇప్పటినే నగరంలోని చాలా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ప్రధాన ప్రాంతాల్లో రోడ్లు, కాలనీలన్ని చెరువలను తలిపిస్తున్నాయి. దీంతో నగరవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే గురువారం కూడా హైదరాబాద్‌లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఇప్పటికే హైదారాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులకు గురువారం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఐటీ కంపెనీల యజమానులు పోలీసులకు సహకరించాలని పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు నగరంలోని వాహనదారులను కూడా పోలీసులు అలర్ట్ చేశారు. నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందుకు ప్రజల ఎవరూ అనవసరంగా బయటకు రావద్దని.. ఏదైనా అత్యవస పనులు ఉంటే మాత్రమే బయటకు రావాలని సూచించారు.

# పుస్తె మట్టెలు పంపిణీ...



**శంకరపట్నం:ఆగస్ట్ 13(మన వార్త ప్రతినిధి)**
శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన ఆసరి రాజమ్మ-ఐలయ్య దంపతుల కుమార్తె రేణుక వివాహం బుధవారం రోజున జరగగా కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి పథకం క్రింద పుస్తె మట్టెలు కరీంనగర్ డైరీ సూపర్వైజర్ రెడ్డవేన వెంకటేష్,మరియు సంస్థ అధ్యక్షులు కుర్రె వెంకటమల్లు, కార్యదర్శి,శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులుఅ పాల్గొన్నారు.

# శుక్ర,శనివారాల్లో అభిషేకాలు రద్దు

**వేములవాడ ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి) :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్ర ,శనివారాల్లో స్వామివారికి భక్తులు సమర్పించే అభిషేక పూజల సేవలను రద్దు చేసినట్లు ఆలయ ఇంచార్జ్ ఈవో రాధాబాయి ఓ ప్రకటనలో తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి దర్శనానికి వస్తుండడంతో ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవం 16న కృష్ణాష్టమి సందర్భంగా భక్తులు సమర్పించే అభిషేక పూజలను రద్దు చేసినట్లు తెలిపారు. అన్న పూజ సమయానుకూలంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా కోరారు.

# కనాజిగూడ మెయిన్ రోడ్ కల్వర్ట్ పనుల పరిశీలన



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 13 మన వార్త:**మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, కనాజిగూడ మెయిన్ రోడ్‌లో రూ. 1.5 కోట్ల వ్యయంతో జరుగుతున్న కల్వర్ట్ పనులను కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. పరిశీలన కార్యక్రమంలో ఏ ఈ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, బీఆర్ఎస్ నాయకులు వీరేష్, ప్రభాకర్, మోసిన్, శ్రీనివాస్, శంకర్ జనార్ధన్, జేడీ నర్సింగ్, జాంధర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ కల్వర్ట్ పూర్తయితే రాకపోకలకు కలిగే ఇబ్బందులు తగ్గి, వర్షాకాలంలో నీరు నిల్వ సమస్యలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కడప పూజా.. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీ నివాస్



**వేములవాడ , ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి ):**
వేములవాడ పట్టణంలో ని సుభాష్ నగర్ లో పలువురి లబ్దిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భాగంగా బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల కడప పూజా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం లబ్దిదారులకు తోబుట్టు వలె చీర సారె ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు, గత కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న స్వంత ఇంటి కల నెరవేరిందని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు.

# కౌకూర్‌లో రహదారి, జంక్షన్ అభివృద్ధి పనులకు పర్యవేక్షణ



**మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు 13 మన వార్త :**ఆల్వాల్ పరిధిలోకౌకూర్ అభివృద్ధి కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యంగా కొనసాగిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు కౌకూర్ లోని మహాదేవ్‌పుర బస్తీ నుండి కౌకూర్ హనుమాన్ ఆలయ మెయిన్ రోడ్డును కలుపుతున్న ప్రధాన రహదారి మరియు గల్లీ రోడ్లకు సరైన స్లోపులు ఉండేలా కొలతలు తీసుకున్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా, హనుమాన్ ఆలయం వద్ద ఉన్న బాక్స్ డ్రెయిన్‌లోకి సకాలంలో నీరు చేరే విధంగా పనులను రూపకల్పన చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా, హనుమాన్ ఆలయం వెనుకభాగంలో ఉన్న జె.కె. ఆర్కేడ్ ప్రక్కన సూపర్ మార్కెట్ నుండి స్విమ్మింగ్ పూల్ వరకు కుడి వైపున నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని, బతుకమ్మ, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వంటి వేడుకలు నిర్వహించేందుకు అనువైన పెద్ద జంక్షన్‌గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. రఘు, వర్క్ ఇన్స్పెక్టర్ హరి కృష్ణ, తుడిమెల్ల మల్లికార్జున్,అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,గ్రామ పెద్దలు కుసుగుండ్ల బాలకృష్ణ రెడ్డి, అల్లీ మల్లేశ్, సామల వెంకట్ రెడ్డి, సామల సుధర్షన్ రెడ్డి, అంజి రెడ్డి, నాగేశ్, అలాగే కిరణ్, శివరాజ్, మనీష్, శివ,మల్లికార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సహకారం అందించిన 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

# మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ.....



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 13 మన వార్త:**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు కొంపల్లిలో ఘనంగా నిర్వహించిన 'హర్ గర్ తిరంగా' ర్యాలీలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "రాబోయే కాలంలో మన పిల్లలను కమిట్మెంట్‌తో, కన్విక్షన్‌తో ఈ దేశ ఎదుగుదలలో భాగం పంచుకునే గొప్ప పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 'హర్ గర్ తిరంగా' కార్యక్రమంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్, మేడ్చల్ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ శేషగిరి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, కొంపల్లి మండల అధ్యక్షులు సతీష్ సాగర్, జాయింట్ కన్వీనర్ శివాజీ, సరిత, బీజేపీ నాయకులు తదితరులూపాల్గొన్నారు.

## చందాయిపేట పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్



**చేగుంట ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండలంలోని చందాయి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ టీచింగ్ డైరీ రాయాలని, ఇంగ్లీషులో తెలుగులో వ్రాయడం చదవడం నేర్పించాలని , పీఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించాలని, ఉపాధ్యాయ బోధన తీరును పరిశీలించారు. చందాయి పేటలో ఉన్న లైబ్రరీని గ్రామస్తులు కూడా ఉపయోగించుకునే విధంగా చూడాలని, విద్యార్థుల తల్లిదండ్రులు తల్లిదండ్రుల మీటింగ్ కు హాజరై విధంగా గ్రామస్తులు చూడాలని వారు అన్నారు. వృధాగా ఉన్న హాస్టల్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పబ్బ నగేష్, శోభన్, మజామిల్ తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, రవీందర్, ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, వరాల నర్సింలు, శంకర్, యాదగిరి, సలీం, వీణ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



**-24/7అందుబాటులో వివిధ శాఖల అధికారులు, వరద, వర్షం ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి....**

**రాజన్న సిరిసిల్ల జిల్లా , ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి )**
రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వే ల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ నెల 13 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ కార్యాలయాల్లో, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రా వద్దని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# ట్రాఫిక్ సిఐ మురళి ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు




**గజ్వేల్ ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి**
సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని విశ్వతేజ జూనియర్ కళాశాలలో బుధవారం నాడు ట్రాఫిక్ సిఐ మురళి ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్స్, డ్రగ్స్ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ డ్రగ్స్ పై అందరికీ అవగాహన ఉండాలని డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత డ్రగ్స్ నియంత్రణ పై ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నాయిని యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన బండారు శ్రీకాంత్ రావు



**గజ్వేల్ ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి మాతృమూర్తి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు బుధవారం నాయిని యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు నాచారం దేవస్థానం డైరెక్టర్ నాయకం శ్రీనివాస్, సంతోష్ పంతులు, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ ఆర్కే శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, తదితరులు ఉన్నారు

# కొంపల్లిలో 'హర్ గర్ తిరంగా' ర్యాలీలో ఎంపీ ఈటల రాజేందర్



**గంభీరావుపేట. ఆగస్టు 13 మన వార్త ప్రతినిధి..**
గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని సంకల్పంతో కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ మరియు స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. విజయలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం లో భాగంగా ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలను వాడకూడదని, ఎవరైనా ఒకవేళ వాడితే టోల్ ఫ్రీ నెంబర్1908 కు కాల్ చేసి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు మండల కేంద్ర సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఎన్. రమాకాంత్ మాట్లాడుతూ డ్రగ్స్ ని వాడకం, అమ్మడం,కొనడం, నేరమని ఉన్నతమైన ఆదర్శాలతో నేటి యువత దేశ భవిష్యత్తును ఉన్నతమైన ఆదర్శలతో నేటి యువత దేశ భవిష్యత్తును నిర్దేశించేలా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ప్రభాకర్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ ధర్మపురి,డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్. కె. వి. బిక్షమయ్య, మనోహర్, సుచరణ్ శ్రీనివాస్, జగన్నాథం మహేష్, శైలజ భార్గవి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## డ్రగ్స్ బారిన పడకుండా పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



**-ఎస్సై శేఖర్ రెడ్డి...**


**శంకరపట్నం:ఆగస్ట్ 13(మనవార్త ప్రతినిధి)** డ్రగ్స్ బారిన పడకుండా పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి అన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.డ్రగ్స్ గురించి ప్రజలు అవగాహన చెంది యువత డ్రగ్స్ బారిన పడకుండా తోడ్పాటును ఇవ్వాలని సూచించారు.ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలపై వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.డ్రగ్స్ అమ్మకం మరియు కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల వివరాలు సంబంధిత అధికారులకు తెలుపాలని కోరారు.డ్రగ్స్ పై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.డ్రగ్స్ అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డ్రగ్స్ బారిన పడకుండా పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



**శంకరపట్నం:ఆగస్ట్ 13(మనవార్త ప్రతినిధి)** డ్రగ్స్ బారిన పడకుండా పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి అన్నారు.శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.డ్రగ్స్ గురించి ప్రజలు అవగాహన చెంది యువత డ్రగ్స్ బారిన పడకుండా తోడ్పాటును ఇవ్వాలని సూచించారు.ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలపై వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.డ్రగ్స్ అమ్మకం మరియు కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల వివరాలు సంబంధిత అధికారులకు తెలుపాలని కోరారు.డ్రగ్స్ పై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.డ్రగ్స్ అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బురద గుంతలో పడ్డ వృద్ధ దంపతులు



**వేములవాడ ఆగస్టు 13 (మనవార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణం రెండో బైపాస్ రోడ్లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం సమీపంలో రోడ్డులో ఏర్పడ్డ పెద్ద గోతిలో వర్షపు నీరు నిల్వడంతో ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన పిల్లి పోశెట్టి దంపతులు తమ టీవీఎస్ ఎక్సెల్ లో దేవాలయానికి వెళ్తుండగా, వాహనం ఆ గోతిలో పడిపోయింది. దీంతో ఇద్దరూ బురద నీటిలో పడిపోయి స్వల్ప గాయాల పాలయ్యారు. ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

## వేములవాడ పాఠశాలల్లో ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**వేములవాడ ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి)**

వేములవాడ పట్టణంలోని పలు పాఠశాలల్లో బుధవారం ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణల్లో పాఠశాలకు హాజరై చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టి కృష్ణాష్టమి సంబరాలు జరుపుకున్నారు. చిన్ని కృష్ణులు, గోపికలు కలిసి భక్తి పాటలపై నృత్యాలు చేసి అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దీంతో పాఠశాలల్లో పండగ వాతావరణం నెలకొంది.

## సెప్టెంబర్ 3న చలోహైదరాబాద్ విజయవంతం చేయాలి



**శంకరపట్నం:ఆగస్ట్ 13(మనవార్త ప్రతినిధి)** సెప్టెంబర్ 3న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంద రాజు మాదిగ పిలుపునిచ్చారు.బుధవారం శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు,,వికలాంగుల పింఛన్ పెంపుకై మహా గర్జన సభను విజయవంతం చేయుటకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ మాదిగ,మండల ఇంచార్జ్ అంబాల మధురయ్య మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షుడు కలకోట సమ్మయ్య, మాదిగ,శంకర్ మాదిగ సీనియర్ నాయకులు మేకల కుమార్ మాదిగ,మాతంగి నరేష్ మాదిగ,బొజ్జ చంద్రమౌళి మాదిగ,బొజ్జ లింగస్వామి,మాతంగి నరేష్,మోరే రాకేష్ మాదిగ,కనుకుంట్ల అనిరుద్ మాదిగమండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ





**వేములవాడ ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి)** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల, అగ్రహారం నందు నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ మరియు కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎక్సైజ్ సిఐ శ్రీ రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శంకర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీ లావణ్య యాంటీ డ్రగ్స్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కే.వై.కరుణ, వేములవాడ ఎక్సైజ్ ఎస్సై వి .రవి అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించిన వేములవాడ రూరల్ పోలీస్




**వేములవాడ ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ప్రభుత్వ పాఠశాల లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల చే మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి మాదక ద్రవ్యాల గురించి అవగాహన కలిగి ఉండాలి అని మాదక ద్రవ్యాల ద్వారా కలిగే నష్టాల గురించి విద్యార్థుల కు వివరించటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్, ప్రధానోపాధ్యాయులు సదానందం, ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బాపు రెడ్డి, కానిస్టేబుల్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టి వై ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయాల దినోత్సవం



**గజ్వేల్ ఆగస్టు 13 (మన వార్త)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుదవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా టి వై ఆర్ ఫౌండేషన్ లైబ్రరీ అండ్ నాలెడ్జ్ సెంటర్ గజ్వేల్ లో జరిగిన కార్యక్రమంలో చెర్మన్ తలకొక్కుల రాజు మాట్లాడుతూ ఈ లైబ్రరీ అండ్ నాలెడ్జ్ సెంటర్లో చదివి అనేక రంగాల్లో ఉద్యోగాలు సాధించిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు అట్లే వారికి వచ్చిన ఉద్యోగాల్లో కొనసాగుతూ ఉన్నత ఐ ఏ ఎస్, ఐ పి ఎస్ లాంటి ఉన్నత ఉద్యోగాలకు కొరకు కృషిచేయాల్సిందిగా కోరుతు సమాజం లో విద్య ద్వారా ఉన్నత స్థితికి చేరినవారందరూ తిరిగి విద్యార్థులకు గ్రంథాలయాలాంటి తగిన సదుపాయాలు కల్పిస్తూ రాబోయే తరాలను మరింత ఉన్నత విద్యావంతులుగా మేధావులుగా సమాజసేవకులుగా మార్చాల్సిన అవసరం ఉందని తాము విద్యా ద్వారా,సమాజం ద్వారా పొందిన వనరులను తిరిగి ఈ సమాజానికి అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు అలాగే వంద గ్రంథాలయాల స్థాపనలో భాగంగా ఈ సారి త్వరలో జెడ్ పి హెచ్ ఎస్ తిగుల్, రాయపోల్ తదితర గవర్నమెంట్ పాఠశాలల్లో టి వై ఆర్ ఫౌండేషన్ గ్రంథాలయాల స్థాపన జరగనుందని అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు కావాలనుకొనే ఔత్సాహిక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మా టి ఆర్ ఆర్ సంస్థకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు, టి వై ఆర్ ఫౌండేషన్ ఇంతవరకు స్థాపించిన ప్రభుత్వ పాఠశాలలకు ఈ నెల చివరివారంలో పిల్లల మాస పత్రికలు, సిద్దిపేట జిల్లా బడి పిల్లల కథలు మరియు ఇతర పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుంది.అని అన్నారు.


## గొల్లపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం:ఆగస్ట్ 13(మన వార్త ప్రతినిధి)**

శంకరపట్నం మండలం గొల్లపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ,, కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,అందులో భాగంగానే రూ.20 లక్షల వ్యయంతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు.మానకొండూర్ నియోజకవర్గంలో నూతన గ్రామపంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.కృష్ణప్రసాద్,ఎంపీఓ ప్రభాకర్, టీపీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్,శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి,మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చింతి రెడ్డి పద్మ,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షారుక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,నాయకులు ఉడిగె తిరుపతి,తాడిచెర్ల తిరుపతి,ఎగ్గని రమేశ్, ఖాజామొహినుద్దీన్, బి.శ్రీనివాస్ రెడ్డి,గొట్టె మధు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు..



**రామాయంపేట ఆగష్టు 13 (మన వార్తా ప్రతినిధి)**

రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత దేవాలయ 8వ వార్షికోత్స వేడుకలు రామయంపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవ నిర్వహించారు, 250 కళాశాలతో మహంకాళి దేవాలయం నుండి వాసవి మాత దేవాలయం వరకు భాజా భజంత్రీలతో అమ్మవారి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించి ఊరేగింపుగ వెళ్లి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు, అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారు మ్రోగి పోయింది, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ చేశారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ నాయకులు మాట్లాడుతూ రామాయంపేట పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించమని అమ్మవారి కృపా కటాక్షలతో ఈ ప్రాంత ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో, సుబిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు గుండు సత్యనారాయణ సెక్రటరీ ఎనిశెట్టి అశోక్ , చిగుళ్లపల్లి వెంకటేశం వైశ్య సంఘం సెక్రెటరీ పల్లెర్ల రమేష్, తోట గగన్, యాద నాగరాజ్, తోట కిరణ్, కందుకూరు శ్రీనివాస్, ఇమ్మడి శ్రీనివాస్, గజవాడ శ్రీనివాస్, కాసం రాజు, కాసం సంతోష్, మహంకాళి దేవాలయం డైరెక్టర్ దారం సంతోష్ కుమార్,ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీవాణి అశోక్, సెక్రెటరీ కొమ్మర్ల లావణ్య కోశాధికారి గుండు శ్యామల, పిఆర్ఓ కొండేరి మౌలిక తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాల ఆశీస్సులతో కల్వకుర్తిప్రజలకుఎల్లప్పుడూఉండాలి..



**ఆగస్టు 13 మన వార్త ప్రతినిధి**
తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతా పోచమ్మ బోనాల ఆశీస్సులు కల్వకుర్తి ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి నరసింహ, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ కౌన్సిలర్లు నూనె యాదమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మకొండ రాజు, తాళ్ల సురేష్ గౌడ్, రవి, నల్లవారి పల్లి వంశీ ,అల్లుడు కృష్ణ, కేశవులు, వాహేద్, ఖాదర్, గుండియా నాయక్,యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం...




**నార్సింగి ఆగష్టు 13(మన వార్త ప్రతినిధి)**
నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై మండల కేంద్రంలోని రెడ్డి సంఘం లో వీ.ఓ, ఓ.బీ, వీ.ఓ.ఏ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ సీసీ శంకర్, సుల్తానా మాట్లాడుతూ ఈ నెల 30 లోగా నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కొత్తగా వివాహాలు చేసుకుని వచ్చిన మహిళల తో నూతన స్వయం సహాయక సంఘాలు, అరవై సంవత్సరాలు పైబడిన వారితో వృద్ధుల సంఘాలు, దివ్యాంగుల సంఘాలు, కిషోర బాల బాలికల సంఘాలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సూచించారు. సంఘాలు ఆరు నెలలు పొదుపు చేస్తే, ఆ సంఘాలకు ప్రభుత్వం ఏడో నెలలో 15 వేలు రివాల్వింగ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేస్తుందని, వీలైనంత ఎక్కువగా నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన సంఘాల ఏర్పాటు, ఆన్లైన్ నమోదు పై ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు నవనీత, కార్యదర్శి నవనీత, కోశాధికారి ప్రవల్లిక అన్ని గ్రామాల వీ.ఓ.ఏ, ఓ.బీ, వీ.ఓ లు పాల్గొన్నారు.

## పొట్టిపల్లి కి తాత్కాలికంగా నిమ్జ్ రోడ్డు గుండా వెళ్ళాలి



**జహీరాబాద్ ఆగష్టు 13 (మన వార్త):**
ఝరాసంఘం మండలం పొట్టిపల్లి గ్రామానికి నిమ్జ్ రోడ్డు గుండా వెళ్లాలని జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ ప్రజలకు సూచించారు. రాబోయే మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, అల్గోల్ నుండి పొట్టిపల్లి రోడ్ మార్గంలో వాగు నిండుగా ప్రవహిస్తున్నందున ప్రమాదకరమైన బ్రిడ్జి రోడ్డు మార్గాన్ని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో తాత్కాలికంగా మూసి వేయబడిందని తెలిపారు. ఇట్టి విషయాన్ని పొట్టిపల్లి గ్రామ వాహన దారులు గమనించి నిమ్జ్ రోడ్డు మార్గంలో ప్రయాణించ గలరని ఎస్ఐహాకోరారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...




**-ఎస్సై నారాయణ గౌడ్....**
**చిన్న శంకరంపేట ఆగష్టు 13 (మన వార్త ప్రతినిధి)**
యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై నారాయణ గౌడ్ సూచించారు బుధవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల వల్ల వచ్చే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఎస్సై నారాయణ గౌడ్ మాట్లాడుతూ యువత ఉన్నత లక్ష్యాల కోసం భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అప్పుడే యువత తన అనుకున్న లక్ష్యాన్ని చేరెందుకు ముందుకు పోతారని ఆయన సూచించారు, అనంతరం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శశిధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం




**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు, వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి బట్ట నాగేందర్..**
**వెంకటాపురం ఆగస్టు 13 మనవార్త**
అందించిన ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రరం గ్రామంలో గత సంవత్సర కాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు, ఉండటానికి సరైన ఇల్లు కూడా లేక ఇబ్బంది పడుతున్న ఎక్కిపోయిన వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకున్నా అదే గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయంగా కుటుంబ సభ్యులకు 4 వేల రూపాయలు,25 కేజీల బియ్యం బస్తా అందజేసి నీరుపేద కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. ప్రతి ఒక్కరు నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు కాలం బుచ్చయ్య,సోలం సుధాకర్,కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు,సొలం సతీష్, బంద రాములు,పొనగంటి కృష్ణారావు,కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్,బట్ట మోహన్ రావు,అంకన నరేష్. మంచర్ల సాంబం,కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్,దర్రాజు కృష్ణమూర్తి,బట్ట పురుషోత్తం, కుంట రఘుబాబు,పోడెం సురేష్,బట్ట పురుషోత్తం,బట్ట రాంబాబు, కుంట నరసింహారావు,మంచర్ల మణికుమార్,బట్ట బాలు, బంధం శ్రీలత,పానెం సరస్వతి, ఎక్కిపోయిన చిన్నమ్మ,బట్ట లాలమ్మ,మడకం లక్ష్మిదేవి,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## బస్తీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం హైడ్రా టీం సహాయం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ మచ్చ బొల్లారం లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మహేష్ చేలిమేళ ఆధ్వర్యంలో బటన్ గూడ, బుడగ జంగం బస్తి ప్రాంతంలోని డ్రైనేజీ వ్యర్థాలను హైడ్రా టీం సహాయంతో తొలగించడం జరిగింది. ఈ చర్యతో బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ, సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నడిరోడ్డుపై విరిగిన లారీ ట్రాలీ లింకు రాడ్డు



**-కరీంనగర్-వరంగల్ రహదారిపై నిలిచిన వాహనాలు....**
**శంకరపట్నం:ఆగస్టు13(మనవార్త ప్రతినిధి)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద లారీ ట్రాలీ లింక్ రాడ్డు విరిగిపోవడంతో బుధవారం కరీంనగర్-వరంగల్ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. శంకరపట్నం మండలంలోని కల్వల గ్రానైట్ క్వారీకి లారీలో భారీ వీల్ లోడర్ ను తరలిస్తుండగా లారీ ట్రాలీ రాడ్డు విరిగిపోయింది. దీంతో వరంగల్ వైపు వెళ్లే వాహనాలు కరీంనగర్-వరంగల్ రహదారిపై నిలిచిపోవడంతో జేసీబీ తీసుకువచ్చి లారీపై యంత్రాన్ని కిందికి దించి లారీని జెసిబి సహాయంతో పక్కకు జరిపించారు. తాత్కాలికంగా మరో మార్గం గుండా వాహనాలను మళ్లించడంతో ట్రాఫిక్ క్లియర్ అయింది. భారీ వీల్ లోడర్ దారి గుండా కల్వల గ్రానైట్ కు వెళ్ళిపోయింది.

## మద్యం సేవించి వాహనాలను నడిస్తే కఠిన చర్యలు తప్పవు...




**-ఎస్సై భీమరి సృజన....**
**నార్సింగి ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నార్సింగి మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై నార్సింగి ఎస్ఐ బీమరి సృజన సిబ్బంది తో కలిసి వాహనల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగ్ రూట్ లో వస్తున్న వాహనదారులకు జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ, వాహనాలను రాంగ్ రూట్ లో నడపరాదని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రాణం విలువైనదని ఒక్క సారి పోతే తిరిగి రాదన్న విషయం గుర్తుంచుకోవాలని, ప్రమాదం లో ఒక వేళ ప్రాణాలు పోతే తమ పై ఆధార పడిన వారి కుటుంబం పరిస్థితి ఎమై పోతుందో ఆలోచించుకోవాలని సూచించారూ. ప్రతీ ఒక్కరూ విధిగా వాహనలకు సంబంధించిన పేపర్లు వెంట ఉంచుకోవాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ నియమాలను పాటించాలని, లేకపోతే వారి పై చట్టరీత్య చర్య లు తీసుకుంటామని ఆమె అన్నారు.

## సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదకద్రవ్యాల వినియోగం




**-హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్....**
**హనుమకొండ ఆగస్టు 13(మనవార్త ప్రతినిధి ):** సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదకద్రవ్యాల వినియోగంతో కలుగుతుందని, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అధ్యక్షతన మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం సమాజానికి తీవ్రమైన సమస్యగా మారిందని,అందరూ దీనిపై అప్రమత్తంగా ఉండాలని, జీవితాన్ని చెడగొట్టే అలవాట్లకు బదులుగా లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు పాఠశాలలు,కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో నియమితంగా నిర్వహిస్తున్నామని, సమాజం నుండి మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సమాజానికి, వ్యక్తులకు ప్రమాదకరమని,వాటి వినియోగం లేదా విక్రయం ఎక్కడైనా గమనించిన పక్షంలో సంబంధిత అధికారులకు తక్షణమే తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, మెప్మా అధికారి రజిత రాణి,జిల్లా పంచాయతీఅధికారి లక్ష్మీ రమాకాంత్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర శాఖల అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పాండవుల సురేందర్ నియామకం



**హనుమకొండ ఆగస్టు13(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ వడ్డేపల్లికి చెందిన పాండవుల సురెందర్ ముదిరాజ్ గారిని బీసీ యువజన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నియమక పత్రం అందజేయడం జరిగింది. సురేందర్ మాట్లాడుతూ గత 10 సం.నుండి ముదిరాజ్, బీసీ కులాల ఐక్యత కోసం నేను చేస్తున్న కృషిని గుర్తించి నన్ను బీసీ యువజన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో బీసీ కులలాలో ఐక్యత కోసం,రాబోయే స్థానిక ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో బీసీలు ఎక్కువ సంఖ్యలో సీట్లు సాధించ్చేటేట్లు కృషి చేస్తానని అన్నారు.

# ఈనెల 17 నుండి కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు




**–ఉర్సు ఉత్సవాల నిర్వహణపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సమావేశం....**

**హనుమకొండ ఆగస్ట 13(మనవార్త ప్రతినిధి):** ఈనెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలకు వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేస్తున్నట్లు మేయర్ గుండు సుధారాణి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు,నిర్వహణ, బందోబస్తు, తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తలపై మేయర్, గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్,హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్,కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ గౌస్ హైదర్,కాజీపేట దర్గా పీఠాధిపత ఖుస్రూ పాషా,వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు,నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దర్గా పీఠాధిపతి,మేయర్, గ్రేటర్ కమిషనర్,ఇతర శాఖల అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ రోడ్ల మరమ్మతులు, విద్యుత్ దీపాల అలంకరణ, జనరేటర్,తదితర ఏర్పాట్లను చేస్తామని అన్నారు.ఉత్సవాల నేపథ్యంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని,పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహిస్తామన్నారు.ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు.హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దర్గా ఉత్సవాల నేపథ్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు, నిర్వహణ కు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి...



**–జిల్లా విద్యాధికారి రాధా కిషన్.....**


**చిన్న శంకరంపేట ఆగష్టు 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)** విద్యార్థులలోదాగి ఉన్న ప్రతిభ ను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ సూచించారు బుధవారం చిన్న శంకరంపేటలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి టి ఎల్ యమ్ మేలను ఆయన సందర్శించారు మండలంలోని వివిధ గ్రామాల 56 ప్రాథమిక పాఠశాల నుండి బోధనాభ్యాస సామగ్రిని ఉపాధ్యాయులు ప్రదర్శించడం జరిగింది, విభిన్న రకాల నమూనాలను వారు ప్రదర్శించారు వాటి పనితీరు విద్యార్థులు సులభతరంగా విద్యను నేర్చుకోవడానికి అనువుగా ఉంటుందన్నారు,తెలంగాణ మోడల్ పాఠశాలలో నిర్వహించిన టి.ఎల్.ఎమ్ మేళ ఎంతగానో ఆకట్టుకుంది,ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు సులభంగా విద్యను నేర్చుకోవడం కోసం టిఎల్ఎం మేలా ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులకు ఉత్తమమైన బోధనను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు, విద్యార్థులకు విద్యాబోధన చేసే సమయంలో పాఠాలు చెప్పడమే కాకుండా వస్తువులను చూపిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్య బోధన చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏ ఎంఓ సుదర్శన్ మండల విద్యాధికారి పుష్పవేని ఎంపీడీవో దామోదర్, ఎస్సై నారాయణ గౌడ్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

**–కల్వకుర్తి.ఆగస్టు13.మన వార్త ప్రతినిధి....**

**పదవి ఉన్న లేకున్నా ప్రజల కోసం పని చేసే నాయకుడు బృంగి ఆనంద్ కుమార్** కల్వకుర్తి బిజెపి పార్టీ నాయకులు కొంతమంది పనిగట్టుకుని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడాన్ని ఖండించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పైన విమర్శలు చేశారు.దీనిని ఖండిస్తూ కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి నాయకులు ఎన్నడు ప్రజా సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవు కానీ ప్రజల కోసం నిరంతరం శ్రమించే బృంగి ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి మాట్లాడిన వ్యక్తులకు లేదని బిజెపి పార్టీ నాయకులు చావు బతుకుల మధ్యలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆదుకున్న వారిపైన మీరు మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు.కల్వకుర్తి పట్టణ ప్రజలు గుర్తుపట్టని వ్యక్తి బిజెపి పార్టీలో చైర్మన్ అభ్యర్థిని చెప్పుకోవడం,డబ్బులు ఉన్నాయనే అహంకారం తో ప్రజలను డబ్బుతోకొనయాలని తను చైర్మన్ అయిపోవాలని కనీసం కౌన్సిలర్ గా కూడా పోటీలోలేనివ్యక్తి24గంటలుకల్వకుర్తిప్రజలకుఅందుబాటులో ఉండి ఎన్నో అభివృద్ధి పనులు వస్తున్న ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి అతనికి ఉందా అని ఒక్కసారి గుండెపై చేయి వేసుకొని తనకు తాను చూసుకోవాలని వచ్చే ఎన్నికల్లో కనీసం బిజెపి పార్టీ నుండి సీటు కూడా వస్తుందో రాదో తెలియని వ్యక్తి గుర్రాల రాంభూపాల్ రెడ్డి. బృంగి ఆనంద్ కుమార్ పై మాట్లాడే అర్హత అసలు నీకుందా అని విమర్శించారు. ఇంకా బిజెపి నాయకులు కల్వకుర్తి మున్సిపాలిటీ నుండి వచ్చే ఎన్నికలలో మీరు ఎక్కడ పోటీ చేస్తారో చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో 7 మంది కౌన్సిలర్లు గెలవడంజరిగిందని, మీకు ఒక సీటు వచ్చిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ను కేటాయించిన విషయం లో పార్టీలకతీతంగా బిజెపి నాయకులకు కూడా చోటు కల్పించామని అలాంటి వ్యక్తి పైన మీరు మాట్లాడే హక్కు లేదని మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి,పుస్తకాల రాహుల్,వెంకట్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎజాస్, గోరేటి శ్రీనివాసులు, మబ్బు రామ రాజు,చిన్న, రవి,చిత్తారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేష్మ, రెహానా, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, శ్యామ్ సుంధర్ రెడ్డి,సోఫి,ఆరిఫ్,దాస్య నాయక్, తదితరులు ఉన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందనేత...



**జమ్మికుంట, ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):** పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ బుధవారం అందజేశారు. సాదిక్ అలీ అనే వ్యక్తి జమ్మికుంటలో తన చరవానికి పోగొట్టుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్ సిఐని సంప్రదించాడు. యొక్క ఫోన్ల ఐఎంఈఏ నంబర్ ద్వారా సీ ఈ ఐ ఆర్ పోర్టల్ తో మొబైల్ ని పట్టుకొని బాధితునికి అందజేశారు. ఎవరైనా తన మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నప్పుడు వెంటనే సీ ఈ ఐ ఆర్ పోటల్ లో అప్లోడ్ చేపించుకోవాలనిహోసీఐ సూచించారు.

## జయశంకర్ భూపాలపల్లిలో కేంద్రీయ విద్యాలయం,జవహర్ నవోదయ విద్యాలయాలు

# ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసిన ఎంపీ డా.కడియం కావ్య



**వరంగల్ ఆగస్టు13(మనవార్త ప్రతినిధి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేంద్రీయ విద్యాలయంతో పాటు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని బుధవారం ఢిల్లీలో కేంద్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ ని కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కోరారు.భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఉద్యోగులు, ప్రభుత్వ,ప్రైవేట్ రంగ ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉంటారని,వారి పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. కేంద్రీయ విద్యాలయం వస్తే స్థానిక పిల్లలకు మంచి విద్య అందుతుందని తెలిపారు. ఉద్యోగుల బదిలీల కారణంగా చదువులో అంతరాయం లేకుండా ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లిలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.భూపాలపల్లి జిల్లా గ్రామీణ,ఆర్థికంగా వెనుకబడి ఉందని,జిల్లాలో ఇప్పటివరకు నవోదయ పాఠశాల లేకపోవడంతో ప్రతిభావంతులైన పిల్లలు మంచి రెసిడెన్షియల్ విద్యకు దూరమవుతున్నారని ఎంపీ డా. కడియం కావ్య విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కి వివరించారు.జిల్లాలో నవోదయ పాఠశాల వస్తే గ్రామీణ పిల్లలకు మంచి అవకాశాలు లభిస్తాయని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన స్థలం సదుపాయాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

# వ్యాస రచన పోటీలు నిర్వహించిన జర్నలిస్టులు



**చందుర్తి. ఆగష్టు 13.(మన వార్త ప్రతినిధి)** స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా చందుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున సెల్ ఫోన్ వినియోగం సెల్ ఫోన్ వల్ల లాభాలు, నష్టాలు, అనే అంశం పై మండల స్థాయి లో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభ, బండపల్లి ప్రధానోపాధ్యాయులు జగపతి రెడ్డి లు మాట్లాడుతూ,పిల్లల సృజనాత్మకతను గుర్తుంచడానికి వ్యాసరచన ఫోటీలు ఎంతగానో దోహద పడతాయని ఈ కార్యక్రమాన్ని చందుర్తి ప్రెస్ క్లబ్ వారు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.మున్ముందు విద్యార్థుల కోసం ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.మండల స్థాయి వ్యాస రచన ఫోటీలో తెలుగు మీడియం విభాగం లో ప్రథమ బహుమతి మహి దీక్షత, జడ్పీఎస్ఎచ్ మల్యాల, ద్వితీయ బహుమతి లతికాశ్రీ , లింగంపేట ఇంగ్లీష్ మీడియం మొదటి బాహుమతి ఎం లిఖిత్,మరిగడ్డ శ్రీ చరణ్, నర్సింగాపూర్, కన్సోలేషన్ బహుమతులు వి. ఆకర్షణ జడ్పిహెచ్ఎస్ మూడపల్లి , వి. వరుణ్ జెడ్పిహెచ్ఎస్ జోగాపూర్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెర్వ రమేష్, అమర్ నాథ్, జనార్దన్, పావని,చైతన్య,చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య ప్రధాన కార్యదర్శి రాజూరి విష్ణు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మ్యాకల కొమురయ్య, గంగాధర్ మర్రి నిశాంత్, బోట్లవార్ శ్రీనివాస్, వంకాయల కార్తీక్, మొయినొద్దీన్, మధు, యాకూబ్,రఘురాం సద్గుణ చారి లు పాల్గొన్నారు.


# రైతు చట్టాలపై రైతులకు అవగాహన ఉండాలి...



**– రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ .....**

**చిన్న శంకరంపేట ఆగష్టు 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)** రైతులకు చట్టాలపై అవగాహన ఉంటేనే రైతులు తమ భూములను కాపాడుకోగలుగుతారని రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ సూచించారు, రైతు సాగు న్యాయ యాత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం చిన్న శంకరంపేట మండల కేంద్రం లోని రైతు వేదికలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ రైతుల కోసం 174 చట్టాలు ఉన్నాయని తెలిపారు రైతులకు చట్టాలను చుట్టాలుగా చేయడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు ఈ సందర్భంగా ఆయన భూ రికార్డుల ప్రాముఖ్యత భూభారతి చట్టం మరియు దాని అమలు విధానం గురించి రైతులకు వివరించారు అనంతరం ఆయన తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు, చట్టాలన్ని రైతులకు చుట్టాలని గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని అలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు, రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకూడదని రెవెన్యూ అధికారులే రైతుల వద్దకు వెళ్లి భూ సమస్యలు తెలుసుకునేందుకే భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన సూచించారు, కార్యక్రమానికి హాజరైన రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ లో లైసెన్సులు సర్వేయర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాలతి మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, హరి వెంకట ప్రసాద్, రాజేందర్ రెడ్డి, న్యాయవాదులు అభిలాష్, జీవన్, మల్లేష్, ప్రవీణ్ సందీప్, మెదక్ జిల్లా లైసెన్స్ సర్వేయర్లు శ్రీకాంత్, బాలకృష్ణ, రవీందర్ రెడ్డి, నర్సింలు, రాజు నాయక్, మహేష్ గౌడ్, రమేష్ గౌడ్, ఏ ఈ ఓ లు నాగేందర్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ భీమా చెక్కు అందజేత..



**జమ్మికుంట, ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):**

ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీ తీసుకొని దురదృష్టవశాత్తు గుండెపోటుతో మరణించిన పూలాల కుమారస్వామి (జమ్మికుంట మున్సిపాలిటీ బిల్ కలెక్టర్) కుటుంబానికి 10 లక్షల బీమా సొమ్మును మృతుని భార్య పూలల సుమలతకు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా భీమా చెక్కు అందించడం జరిగింది. పూలాల కుమారస్వామి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో స్మార్ట్ స్కాలర్ అనే పాలసీ తీసుకోవడం జరిగిందని, ఈ పాలసీకి గాను మూడు సంవత్సరాల ప్రీమియం చెల్లించడం జరిగిందని, గుండెపోటు రావడం వల్ల అతని కుటుంబానికి 10 లక్షల బీమా సొమ్ము వెంటనే అందించడం జరిగిందన్నారు. అతనూ కట్టవలసిన రెండు కిస్తీలను ఎస్బిఐ లైఫ్ కంపెనీ చెల్లిస్తుందని, తద్వారా 25వ సంవత్సరం నాడు పాపకు మెచ్యూరిటీ అమౌంట్ అందుతుందన్నారు. భీమా చెక్కు పంపిణీలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ టెరిటరీ మేనేజర్ భీమని రమేష్ బాబు, లైఫ్ మిత్రులు జడల చిరంజీవి, బోగోజు అనిల్ కుమార్, మేకల వేణుగోపాల్, మునిసిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవు




**వరంగల్ ఆగస్టు13(మనవార్త ప్రతినిధి):** సైలెన్సర్లు మార్పు చేసి వాహనం నడిపితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ హెచ్చరించారు.వరంగల్ ట్రై సిటీ లోని వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నఅధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో రాకెట్ నమూనాతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ట్రాఫిక్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన పైలాన్ బుధవారం ట్రాఫిక్ ఏసీపీ ఆవిష్కరించారు.అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను నేరమని యువతకు గుర్తు చేసేందుకుగాను స్వాధీనం చేసుకున్న సైలెన్సర్లతో రాకెట్ పైలాన్ ఏర్పాటు చేయడం జరిగిందని.ఇప్పటి వరంగల్ వరకు ట్రై సిటీ పరిధిలో 2024 సంవత్సరం లో మొత్తం 1246 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఇందులో హన్మకొండ లో 557, వరంగల్ 335, కాజీపేట లో 354 సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకోగా,2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకు ట్రాఫిక్ పోలీసులు 592 సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో హన్మకొండ 242,వరంగల్ 85, కాజిపేట లో 265 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ పేర్కొన్నారు.ఇపైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి పాల్గొన్నారు.

# జమ్మికుంట లో తిరంగా ర్యాలీ..



**జమ్మికుంట, ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మువ్వన్నెల జెండా చేబూని తిరంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వం, ఆత్మగౌరవానికి ప్రతీక మన మువ్వన్నెల జెండా.దేశ భక్తికి, సమగ్రతకు, జాతీయ భావానికి, ఐక్యతకు కూడా ప్రతిబింబం ఈ మూడు రంగుల జెండా దేశ ప్రజలందరినీ ఒక తాటిపైకి తెచ్చేందుకు త్రివర్ణ పతాకాన్ని మించిన సాధనం ఏముంటుందని,అందుకే మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత మూడు సంవత్సరాలు కిందట 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా పేరిట దేశంలోని ప్రతి పౌరుడు తమ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటాలని ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, రాజేష్ ఠాకూర్, గూడూరి శ్రీనివాస్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, అప్పం మధు, ఇటుకాల స్వరూప, బచ్చు శివన్న, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, బల్సుకూరి రాజేష్, కొండ్లె నగేష్, బూరుగుపల్లి రాము, శనిగరపు రవి, యాంసాని సమ్మయ్య, బొజ్జ శరత్, మురికి మహేష్, మేడిపల్లి మహేష్, ఆకుల పోచయ్య, సిరియాల విజయ్, శ్రీవర్తి ప్రవీణ్, రోషన్, బోనగిరి ప్రణీత్, ముకుందా సుధాకర్, నాగపురి విజయ్, అప్పాల రవిందర్, మ్యాదరి శంకర్, మల్లాడి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు విధిగా చెత్తను వేరు చేయాలి...




**–మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని అందులో భాగంగానే బుధవారం పట్టణంలోని బాలికల పాఠశాలలో వాతావరణంలో వచ్చే మార్పులు, చెత్త సేకరణపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు మీ తల్లిదండ్రులకు చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను వేరుగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి చెత్త డబ్బులు అందించామని, చెత్తను వేరు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో డిఆర్ సిసి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తడి చెత్తతో ఎరువులను తయారు చేస్తున్నామని, పొడి చెత్త అంటే ప్లాస్టిక్ బాటిళ్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను వేరు చేయడానికి సంఘ సభ్యులు 10 మంది ఉన్నారని, వారికి కూడా అక్కడ జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు విధిగా చెత్తను వేరు చేయాలని అయన విద్యార్థులకు వివరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బ్యాగ్ లు అందించగా, డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న వారందరికీ పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది ఈఈ శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మరిగడ్డ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ



**చందుర్తి మండలం, (మన వార్త ప్రతినిధి) ఆగష్టు 14**

చందుర్తి మండలం మరిగడ్డ గ్రామం లో ప్రభుత్వ హైస్కూల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై చందుర్తి మండల ఎస్ ఐ రమేష్ విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత అభియాన్ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు ఎస్సై రమేష్ ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ,విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్ ఒక్కసారి అలవాటు అయితే వ్యక్తి ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబం, సమాజం నాశనం అవుతుందని హెచ్చరించారు.విద్యార్థులు డ్రగ్స్ రహిత జీవన శైలి పాటించడం, చుట్టుపక్కల వారు మాదక ద్రవ్యాలకు బారిన పడకుండా చూడడం, వాటి విక్రయం, కొనుగోలు, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించడం, డ్రగ్స్ లేని సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# ఓరుగల్లులో దంచికొట్టిన వాన..

మొదటి పేజీ తరువాత...

కాలనీ, మధురానగర్, పద్మానగర్, డీకే నగర్, శాకారాశికుంట కాలనీలు జలమయమయ్యాయి. హనుమకొండ సిటీ పరిధిలో గోకుల్ నగర్ ఏరియాలో పలు ఇండ్లల్లోకి వరదనీరు చేరగా.. అశోక్ కాలనీ, అంబేద్కర్ నగర్, సమ్మయ్య నగర్, రామ్‌నగర్, వికాస్ నగర్, భవానీ నగర్, హనుమకొండ బస్టాండ్, చౌరస్తా ఏరియాల్లో వరద నీరు చేరింది. నయీంనగర్ నాలా వెడల్పు చేసి ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టడం, నయీంనగర్ బ్రిడ్జిని వెడల్పు చేయడంతో గతంతో పోలిస్తే వరద ఇబ్బందులు చాలా వరకు తగ్గాయి. **కట్టుబట్టలు తప్పితే ఏం మిగల్లే..** అర్ధరాత్రి కురిసిన భారీ వర్షంతో 20 కాలనీల్లోని ఇండ్లలోకి వరద నీరు చేరగా.. బాధితులకు కట్టుబట్టలు తప్ప ఏం మిగలలేదు. కరెంట్ కూడా లేకపోవడంతో ఇంట్లోని సామాను కాపాడుకోలేకపోయారు. ఇండ్లల్లో మంచాలు, టీవీలు, కూలర్లతో పాటు బియ్యం, ఉప్పుపప్పులు, కట్టుకునే బట్టలు పనికిరాకుండా పోయాయి. బోర్ల చుట్టూ బురద పేరుకుపోవడంతో మంచి నీళ్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఆటోలు, బైకులు, సైకిళ్లు వరద నీటిలో మునిగి పనికి రాకుండా పోయాయి. **బాధితులకు భరోసా..** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ, వరంగల్ కలెక్టర్ సత్యశారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేర్చి పునరావసం కల్పించేలా చర్యలు తీసుకున్నారు. డీఆర్ఎఫ్ బృందాలు తెల్లవారుజామునే కాలనీలకు చేరుకుని బాధితులకు అండగా నిలిచారు. వరద తీవ్రత ఎక్కువగా ఉన్న మిల్స్ కాలనీ, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, సీఐ షుకూర్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. మిల్స్ కాలనీ ఇన్స్‌పెక్టర్ బొల్లం రమేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది నీట మునిగిన ఇండ్ల నుంచి చిన్నారులు, వృద్ధులను బయటకు తీసుకొచ్చారు. నాలా విస్తరణ పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్, బల్దియా కమిషనర్ తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సమాచారం మేరకు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు.

# ప్రాణాంతకమైన డ్రగ్స్ కు దూరంగా ఉండాలి



**–యం వెంకటయ్య యంవిఐ...**

**జహీరాబాద్, ఆగష్టు 13 (మన వార్త):** ప్రాణాంతకమైన డ్రగ్స్ కు దూరంగా ఉండాలని జహీరాబాద్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ మహేశ్వరం వెంకటయ్య అన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, గంజా లాంటి మత్తు పదార్థాల వలన ఎదురయ్యే అనారోగ్య సమస్యలను, వాటి ప్రభావంతో కుటుంబాలు వీధిన పడే దుర్భర పరిస్థితులను వివరించారు. డ్రగ్స్ కు దూరంగా ఉండి, తమ ప్రాణాలు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తామని బుధవారం జహీరాబాద్ ఆర్టీఓ కార్యాలయంలో యంవిఐ వెంకటయ్య ప్రజలతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గజేందర్, జూనియర్ అసిస్టెంట్ స్రవంతి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



**–జిల్లా కలెక్టర్.....**

**జహీరాబాద్ ఆగష్టు 13 (మన వార్త):** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, జిల్లా పరిది ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నందున జాగ్రత్తగా ఉండాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ప్రజలకు సూచించారు. బుధవారం జహీరాబాద్ ప్రాంతం లోని వాగులు, వంకలను, బ్రిడ్జి లను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, ఆర్డీఓ రాంరెడ్డి, జహీరాబాద్ డిఎస్పీ సైదా, సిఐ శివలింగం తో కలిసి జిల్లా కలెక్టర్ కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఆపత్కర ప్రమాదాలు సంభవించిన వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని, బాధితులను సంరక్షించే ప్రయత్నం చెయ్యాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# జమాతే- ఉల్మ - నూతన కమిటీ ఏర్పాటు



**హుజురాబాద్/జమ్మికుంట, ఆగస్ట్ 13( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జమాతే- ఉల్మ - నూతన కమిటీని ఎన్నుకున్నారు.జమాతే- ఉల్మ్- నూతన కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ నజీర్ ఖురేషి మౌలానా జనరల్ సెకరటరీగా ఫసియుద్దీన్ మొహమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఇట్టి కార్యక్రమంలోని హుజురాబాద్ మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మరియు కరీంనగర్ జిల్లా ముఫ్తీ గాయశుద్దీన్ ఆధ్వర్యంలో జమ్మికుంటలో ని మజిదే ఖాదర్ హలీమా మౌలానా నజీర్ ఖురేషి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ముస్లిం మత పెద్దలు సమక్షంలో ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ముఫతి గాయశుద్దీన్ మాట్లాడుతూ ఈ యొక్క జమాతే- ఉల్-మ్, అందరం కలిసికట్టుగా పని చేయాలని ప్రతి ముస్లిం పౌరుని పై హక్కు ఉందని మరియు ముందుకు సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలోని, ఇమ్రాన్ మౌలానా, జమ్మికుంట కబ్రిస్తాన్ కిద్మాత్ అధ్యక్షులు, సలీం భాయ్, మజీదే ఖాదర్ హలీమా సెక్రెటరీ సర్వర్, బాగ్దాద్, మజిదే సైతని, ( ఆబాది జమ్మికుంట ) సదర్, మొహమ్మద్ హబీబ్, సీనియర్ జర్నలిస్ట్ బాబా, సాదిక్, ఫయాజ్, తదితరులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## చైనాపై సుంకాలకు ట్రంప్ వెనకడుగు

మొదటి పేజీ తరువాత...

అమలును నవంబర్ 10వ తేదీ అర్ధరాత్రి వరకూ నిలిపివేస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశానని ట్రంప్ తన సామాజిక ట్రూత్ సోషల్ మాధ్యమ వేదికలో ప్రకటించారు. అటు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ కూడా మంగళవారం ఉదయం సుంకాల విధింపునకు విరామం ప్రకటించింది. వాణిజ్యం, పెట్టుబడుల పరిమితి జాబితాలోకి అమెరికా సంస్థలను చేర్చడాన్ని కూడా 90 రోజులు వాయిదా వేసింది. చైనా వస్తువులపై అమెరికా 145 శాతం వరకూ సుంకాలు విధించకుండా తాజా కార్యనిర్వాహక ఆదేశాలు నిరోధిస్తాయి. అలాగే అమెరికా వస్తువులపై చైనా కూడా 125 శాతం టారిఫ్ విధించదు. ప్రస్తుతం చైనా దిగుమతులపై అమెరికా 30 శాతం, అమెరికా దిగుమతులపై చైనా 10 శాతం సుంకాలు విధిస్తున్నాయి. 'ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలలో పరస్పర వాణిజ్యం లేకపోవడం, దాని ఫలితంగా తలెత్తే జాతీయ, ఆర్థిక భద్రతా సమస్యలను పరిష్కరించడానికి చైనాతో అమెరికా చర్చలు కొనసాగిస్తుంది' అని ట్రంప్ తన ఉత్తర్వులలో తెలియజేశారు. కాగా చైనా, అమెరికా మధ్య సుంకాలపై గతంలో కుదిరిన ఒప్పందం మంగళవారం మధ్యాహ్నం ముగిసింది. తాజాగా గడువు పొడిగించడంతో క్రిస్మస్ సీజన్ కోసం దిగుమతులను పెంచుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా తక్కువ సుంకాలతో ఎలక్ట్రానిక్స్, దుస్తులు, బొమ్మలు సహా పలు వస్తువులను అమెరికా దిగుమతి చేసుకోవచ్చు.

## ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు పౌరసత్వాన్ని నిరూపించవు

మొదటి పేజీ తరువాత...

బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లో ప్రవేశించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న బాబూ అబ్దుల్ రూఫ్ సర్దార్‌కు బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ అమిత్ బోర్కార్ ధర్మాసనం నిరాకరించింది. రాజ్యాంగంలోని సిటిజన్‌షిప్ చట్టం ప్రకారం మాత్రమే పౌరుల పౌరసత్వాన్ని నిర్ణయించగలమని, అంతేకానీ ఆధార్, పాన్, ఓటర్ ఐడీలతో కాదని ధర్మాసనం పేర్కొంది. ఈ కార్డులు గుర్తింపు కోసం, అలాగే ప్రభుత్వ సేవల లబ్ధి పొందేందుక మాత్రమే ఉపయోగపడతాయని తెలిపింది. అబ్దుల్ సర్దార్ అక్రమంగా భారత్‌లో ప్రవేశించడమే కాకుండా ఆధార్, పాన్, ఓటర్, భారత పాస్ పోర్టు తదితర నకిలీ ధ్రువపత్రాలను కూడా పొందాడని పోలీసులు చెప్తున్నారు. అతనికి బెయిల్ ఇస్తే పారిపోయే ప్రమాదం ఉందన్న వారి వాదనతో కోర్టు కూడా ఏకీభవించింది. 'పౌరసత్వాన్ని 1955 సిటిజన్‌షిప్ చట్టం ప్రకారమే నిర్ధారించాలి. కేవలం ఆధార్, పాన్, ఓటర్ ఐడీలు ఏంటే వాళ్లు భారత పౌరులు అయిపోరు' అని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది.

## పలు జిల్లాల్లో దంచికొడుతున్న వానలు


- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు ...
- లోతట్టు ప్రాంత ప్రజలకు అధికారుల హెచ్చరికలు ...

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వేల ఎకరాల్లో పొలాలు నీటమునిగాయి. పొలాలను చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో గుంటూరు జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. మంచికలపూడి-కంతంరాజు కొండూరు మధ్య వాగు ఉధృతితో లారీ చిక్కుకుపోయింది. మంగళగిరిలో కురిసిన భారీ వర్షానికి టిడ్కో ఇళ్లు నీటమునిగాయి. చుట్టూ చేరిన నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి కూడలి వద్ద రహదారిపై వరదనీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలు వరద నీటిలో చిక్కుకుపోయాయి. తుళ్లూరు మండలం పెదపరిమి వద్ద కోటేళ్లవాగు పొంగి ప్రవహిస్తోంది. పెదపరిమి-తుళ్లూరు మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లాం వద్ద కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గుంటూరు-తాడికొండ మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర మండలాల పరిధిలో పంటపొలాల్లోకి వరదనీరు చేరింది.

# భారత జాతీయ పతాక నేపథ్యం



త్రివర్ణపతాకం భారత దేశపు గడ్డమీద మొదటి సారిగా బోస్ చేత మణిపూరులో ఆవిష్కరించబడింది. 1923లో మొదట ఎగిరిన స్వరాజ్ పతాకం అని పేరున్న భారత జాతీయ కాంగ్రెస్ పతాకం భారత జాతీయ పతాకానికి ఆధారం. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆజాద్ హింద్ ఫౌజ్ వాడిన జెండా, అదే సమయంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ ఈ పతాకాన్ని స్వల్పమార్పులతో – చరఖా స్థానంలో "ఆజాద్ హింద్" అన్న అక్షరాలు, ముందుకు దూకుతున్న పులిబొమ్మతో–వాడుకొంది. 20వ శతాబ్దం ప్రారంభంలో స్వాతంత్ర్యోద్యమం బాగా ఊపందుకున్నప్పుడు జాతీయోద్యమ స్ఫూర్తిని, లక్ష్యాలను ప్రతిబింబించే జాతీయ పతాకం అవసరమైంది. 1904లో వివేకానందుడి శిష్యురాలైన ఐరిష్ వనిత సోదరి నివేదిత భారతదేశపు మొట్టమొదటి పతాకాన్ని రూపొందించింది. ఇది పసుపు, ఎరుపు రంగుల్లో ఉన్న జెండా. జెండా మధ్య భాగంలో వజ్రాయుధం, తెల్ల తామర గుర్తులున్నాయి. "(భారత) మాతకు వందనం" అనే అర్థం వచ్చే బెంగాలీ మాటలు (వందేమాతరం)" ఆ జెండా మీదున్నాయి. ఎరుపు స్వాతంత్ర్య పోరాటానికి, పసుపు విజయానికి, తెల్లతామర స్వచ్ఛతకు చిహ్నాలు. 1907 లో మేడం భికాజీ కామా ఎగరేసిన జండా మొట్ట మొదటి త్రివర్ణ పతాకం1905లో జరిగిన బెంగాల్ విభజనను వ్యతిరేకిస్తూ జరిగిన ఒక నిరసన ప్రదర్శనలో 1906 ఆగష్టు7 న కలకత్తాలోని పార్శీబగాన్ స్క్వేర్లో శచీంద్ర ప్రసాద్ బోస్ చే ఆవిష్కరించ బడింది. ఈ పతాకాన్ని "కలకత్తా పతాకం" అంటారు. ఈ పతాకంలో సమాన వెడల్పుతో అడ్డంగా మూడు పట్టీలున్నాయి: పైన నారింజ రంగు, మధ్యలో పసుపుపచ్చ, క్రింద ఆకుపచ్చ పాటు సమాంతర గీతలను కలిగి ఉంది. పైపట్టీ మీద సగం విచ్చుకున్న ఎనిమిది తామర పూలు, క్రింది పట్టీ మీద నెలవంక, సూర్యుడు మధ్యలో దేవనాగరి లిపిలో "వందేమాతరం" అనే అక్షరాలు ఉన్నాయి. 1917 లో హెూంరూల్ ఉద్యమంలో వాడిన జండా, 1907 ఆగష్టు 22 న మేడం భికాజీ కామా జర్మనీ లోని స్టుట్‌గార్ట్ లో మరో జండాను ఎగరేసింది. ఈ జండాలో పైన ఆకుపచ్చ, మధ్యన కాషాయం, అడుగున ఎరుపు రంగులు ఉన్నాయి. ఇందులో ఆకుపచ్చ ఇస్లాముకు, కాషాయం హిందూ, బౌద్ధాలకు సూచికలు. ఆకుపచ్చ పట్టీలో బ్రిటిషు భారతంలోని 8 ప్రావిన్సులకు గుర్తుగా 8 పద్మాలు ఉన్నాయి. మధ్యనున్న కాషాయ పట్టీలో దేవనాగరి లిపిలో వందేమాతరం రాసి ఉంది. అడుగున ఉన్న పట్టీలో స్థంభానికి దగ్గరగా నెలవంక, రెండో చివర సూర్యుడు ఉన్నాయి. ఈ జండాను భికాజీ కామా, వీర సావర్కార్, శ్యాంజీ కృష్ణ వర్మలు కలిసి తయారు చేసారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యాక, బెర్లిన్ కమిటీలోని భారతీయ విప్లవకారులు దీన్ని స్వీకరించాక, ఈ జండా బెర్లిన్ కమిటీ జండాగా పేరు పొందింది. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మెసొపొటేమియాలో ఈ జండాను విస్తృతంగా ఉపయోగించారు. గదర్ పార్టీ జండాను కూడా అమెరికాలో భారతీయ చిహ్నంగా కొన్నాళ్ళు ఉపయోగించారు. 1917లో తిలక్, అనీబిసెంట్లు హెూంరూల్ ఉద్యమంలో ఐదు ఎరుపు, నాలుగు ఆకుపచ్చని అడ్డపట్టీలు గల ఇంకొక జెండాను వాడారు. జెండా పైభాగంలో ఎడమవైపు తాము కోరిన డొమినియన్ హెూదాకు సూచికగా యూనియన్ జాక్ గుర్తు, కుడివైపు తార-నెలవంక గుర్తులను వాడారు. దానికి దిగువన హిందువులకు పవిత్రమైన సప్తర్షి మండలానికి గుర్తుగా ఏడు నక్షత్రాలున్నాయి. యూనియన్ జాక్ ఉండడం వల్లనేమో ఇది జనామోదం పొందలేకపోయింది. 1916లో మచిలీపట్నానికి చెందిన పింగళి వెంకయ్య ఒక జాతీయ పతాకాన్ని రూపొందించే ప్రయత్నం చేశాడు. ఆయన ప్రయత్నాన్ని గుర్తించిన ఉమర్ సుభాని, ఎస్.బి.బొమ్మన్‌జీ ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ మిషన్ ను ఏర్పాటుచేశారు. వెంకయ్య తాను రూపొందించిన పతాకాన్ని గాంధీజీకి చూపించగా, ఆయన దాంట్లో భారతదేశానికీ, దేశం తానెదుర్కొంటున్న సమస్యలనుంచి విముక్తి పొందడానికీ చిహ్నంగా నిలిచిన చరఖా (రాట్నము)ను చేర్చమని సలహా ఇచ్చాడు. నిరాడంబరమైన రాట్నము గాంధీజీ నేతృత్వంలో భారతదేశ ఆర్థిక పునరుత్థానానికి ప్రతీకగా నిలిచింది. పింగళి వెంకయ్య గాంధీ సూచన ప్రకారం ఎరుపు-ఆకుపచ్చ రంగు పట్టీలమీద రాట్నము గుర్తును రూపొందించి చూపాడు. ఐతే అది అన్నిమతాలకూ ప్రాతినిధ్యం వహించేలా లేదని గాంధీ దాన్ని తిరస్కరించాడు. గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఇంకొక త్రివర్ణపతాకం పైనుంచి క్రిందకు వరుసగా తెలుపు, ఆకుపచ్చ, ఎరుపుపట్టీలతో, మూడు పట్టీలమీదుగా ఒకే పెద్ద రాట్నము గుర్తుతో రూపొందించ బడింది. ఆ మూడు పట్టీలు మైనారిటీ మతాలు, ముస్లిం, హిందూ మతాలకు సూచికలు. ఇది అప్పటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యపోరాటం సాగిస్తోన్న ఐర్లాండు పతాకాన్ని పోలి ఉంది. ఈ పతాకాన్ని అహమ్మదాబాదు కాంగ్రెసు సమావేశంలో ఆవిష్కరించారు. ఇది కాంగ్రెసు అధికార పతాకం కాకపోయినా జాతీయోద్యమంలో ఎక్కువగా వాడారు. ఐతే ఆ జెండాలో మతాలకు చిహ్నాలుండడం చాలామందికి నచ్చలేదు. 1924లో కలకత్తాలో సమావేశమైన ఆలిండియా కాంగ్రెస్ హిందువులకు చిహ్నాలుగా కాషాయ రంగును, గదను చేర్చాలని కోరింది. అదే సంవత్సరం హిందూ యోగుల, ముస్లిం ఫకీర్లు-దర్వేషీల వైరాగ్యానికి చిహ్నమైన జేగురు రంగును చేర్చాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. సికు?లు తమ మత చిహ్నంగా పసుపురంగును కూడా చేర్చాలని, లేనట్లైతే మతపరమైన సూచికలను పూర్తిగా తొలగించాలని కోరారు. భారత దేశంలో అతిపెద్ద రాజకీయ వేదికగా ఉన్న భారత జాతీయ కాంగ్రెసు 1921లో తెలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులతో అనధికారికంగా ఒక పతాకాన్ని రూపొందించుకొంది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఒక యువకుడు జెండా తయారు చేసి గాంధీజీకి ఇచ్చాడు. ఈ కార్యక్రమం 1921లో బెజవాడ (ప్రస్తుతం విజయవాడ)లో జరిగింది. ఇది రెండు రంగులతో తయారు చేయబడింది. ఎరుపు హిందూ మతానికి, ఆకుపచ్చ ఇస్లాం మతానికి, తెలుపు ఇతర మతాలకు సూచికలు.




కాంగ్రెసు 1931లో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో, మధ్యలో రాట్నము బొమ్మగల పతాకాన్ని తన అధికారిక పతాకంగా స్వీకరించింది. ఈ పతాకంలో ఎటువంటి మతపరమైన ప్రతీకలూ లేవు. ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1931 ఏప్రిల్ 2న ఈ వివాదాలను పరిష్కరించడానికి ఏడుగురు సభ్యులతో ఫ్లాగ్ కమిటీని నియమించింది. "జెండాలోని మూడు రంగులూ మతాలనుద్దేశించినవే కాబట్టి అభ్యంతరకరమైనవేనని" కమిటీ తీర్మానించింది. ఫలితంగా పూర్తిగా ఎర్రమట్టిరంగులో, పైభాగాన రాట్నము గుర్తుతో ఒక కొత్త జెండా తయారైంది. దీన్ని ఫ్లాగ్ కమిటీ ఆమోదించినా ఇది కూడా మతపరమైన భావజాలాన్నే సూచిస్తోందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆమోదించలేదు. తర్వాత 1931 కరాచీ కాంగ్రెస్ సమావేశంలో పై నుంచి కిందకు వరుసగా కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల్లో పట్టీలు, మధ్యలో చరఖాతో పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని స్వీకరిస్తూ జాతీయజెండాపై తుది తీర్మానం ఆమోదించబడింది. స్వతంత్ర భారతదేశ జాతీయ పతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్నిరోజుల ముందు ఏర్పాటైన రాజ్యాంగసభ, కాంగ్రెస్ పార్టీ పతాకాన్నే అన్ని పార్టీలకు, అన్ని మతాలవారికి ఆమోదయోగ్యమైన మార్పులు చేసి జాతీయపతాకంగా స్వీకరించడానికి నిర్ణయించింది. అన్నిటికంటే ముఖ్యమైన మార్పు రాట్నము స్థానంలో అశోకచక్రాన్ని చేర్చడం. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయ పతాకంగా ఉద్వేగ భరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.

# కాంతార కష్టాల వెనుక అసలు కథ..!




కేవలం పదహారు కోట్లతో తీసిన ఒక మీడియం బడ్జెట్ సినిమా ఏకంగా నాలుగు వందల కోట్లు వసూలు చేస్తుందని ఎవరు ఊహిస్తారు. కానీ కాంతార సాధ్యం చేసి చూపించింది. అందుకే దాని ప్రీక్వెల్ కాంతార చాప్టర్ 1 మీద విపరీతమైన అంచనాలు ఏర్పడ్డాయి. హొంబాలే ఫిలిమ్స్ ఈసారి బడ్జెట్ ని కూడా అమాంతం పెంచేసింది. అయితే ఈ మూవీ ప్రారంభ దశ నుంచే విపరీతమైన అవాంతరాలు, ప్రమాదాలు ఎదురుకుంది. ఇదంతా దేవుడి శాపమని, ఆపమనే దానికి సూచనని రకరకాల ప్రచారం జరిగింది. దీనికి నిర్మాతల్లో ఒకరైన చలువే గౌడ స్పందిస్తూ కాంతార కష్టాల వెనుక అసలు కథ చెప్పారు. కాంతార స్టార్ట్ చేసినప్పటి నుంచి సినిమాకు సంబంధించి జరిగింది తక్కువ ప్రమాదాలే. నవంబర్ 2024 కొల్లూరు సెట్ లో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల కొందరు యూనిట్ సభ్యులు గాయపడ్డారు. తర్వాత జనవరి 2025లో మరొక సెట్ లో ఫైర్ యాక్సిడెంట్ అయినప్పటికీ ఎవరికీ గాయాలు, ప్రాణ నష్టం జరగలేదు. కొన్ని నెలల క్రితం హీరో కం దర్శకుడు రిషబ్ శెట్టి పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కెమెరా లాంటి పరికరాలు నీటిలో మునిగిపోయాయి తప్పించి ఎవరికి ఏం కాలేదు. కాంతార చాప్టర్ 1 మొదలుపెట్టడానికి ముందే గ్రామదేవత పంజుర్లీని అడిగితే కొన్ని అవాంతరాలు వచ్చినా నిర్విఘ్నంగా పూర్తి చేస్తారని చెప్పింది. దీంతో చిత్ర బృందం చిత్రీకరణ మొదలుపెట్టి దిగ్విజయంగా విడుదలకు రెడీ చేస్తోంది. మధ్యలో జరిగిన కొన్ని ప్రమాదాలు, మరణాలు షూట్ కి ఏ మాత్రం సంబంధం లేనివి. రోజు ఉదయం 6 గంటలకు మొదలయ్యే షూటింగ్ ఏకధాటిగా జరిగేది. దాని కోసం ఉదయం నాలుగు గంటలకే టీమ్ మొత్తం లేవాల్సి వచ్చింది. ఎనభై శాతానికి పైగా రియల్ లొకేషన్లలోనే కాంతార తీశారు. అక్టోబర్ 2 రిలీజ్ కాబోతున్న కాంతార చాప్టర్ 1 కు భారీ బిజినెస్ ఆఫర్స్ ఉన్నాయి. ఇంకా ఎవరిని ఫైనల్ చేయలేదు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన హక్కులకు కనివిని ఎరుగని రేట్ పలకొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# రిలీజ్‌కు ముందే వంద కోట్లు




ఒకప్పుడు సౌత్ ఇండియాలో రజినీకాంత్‌ను మించిన స్టార్ లేదు అన్నట్లుండేది పరిస్థితి. ఆయన సినిమాల బడ్జెట్లు, బిజినెస్‌లు, వసూళ్లు అన్నీ కూడా వేరే లెవెల్లో ఉండేవి. వంద కోట్ల వసూళ్లు వస్తే అద్భుతం అనుకునే రోజుల్లోనే 'రోబో' మూవీతో వందల కోట్ల వసూళ్లు తెచ్చిపెట్టిన ఘనత ఆయన సొంతం. ఐతే గత కొన్నేళ్లలో రజినీ నటించిన పలు చిత్రాలు తీవ్రంగా నిరాశపరిచాయి. 'జైలర్'ను మినహాయిస్తే అన్నీ ఫెయిల్యూర్లే. పేట, పెద్దన్న, వేట్టయాన్ లాంటి చిత్రాలకు అయితే అసలు హైపే లేదు. 'జైలర్' కూడా రిలీజ్ తర్వాతే పుంజుకుంది. కానీ సూపర్ స్టార్ కొత్త చిత్రం 'కూలీ' సంగతి మాత్రం వేరు. ఈ సినిమా మొదలైన దగ్గర్నుంచే మంచి హైప్ తెచ్చుకుంది. రిలీజ్ టైంకి ఆ హైప్ మల్టిప్లై అయింది. గత కొన్నేళ్లలో ఇంత హైప్ తెచ్చుకున్న సినిమా ఇంకోటి లేదు అనే పరిస్థితి కనిపిస్తోంది. 'కూలీ'కి అడ్వాన్స్ బుకింగ్స్ అలా జరుగుతున్నాయి మరి. 'కూలీ' ఫస్ట్ షో పడడానికి ముందే వసూళ్లు రూ.100 కోట్లను టచ్ చేసేలా కనిపిస్తుండడం విశేషం. ఇప్పటికే వరల్డ్ వైడ్ అడ్వాన్స్ బుకింగ్స్‌తో ఈ చిత్రం రూ.70 కోట్ల దాకా రాబట్టింది. సినిమా రిలీజ్ కావడానికి ఇంకా ఒక రోజు పైన సమయం ఉంది కాబట్టి.. ఆలోపు బుకింగ్స్‌తో రూ.100 కోట్ల మార్కును టచ్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

## కెప్టెన్‌గా లక్కీ ఛాన్స్ కొట్టేసిన
# ధోని శిష్యుడు



టీం ఇండియా అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత వచ్చింది. ఇప్పటికే కెప్టెన్‌గా ఆకట్టుకున్న ఈ యువ ప్లేయర్.. మరో కొత్త జట్టుకు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. అలాగే, టీమిండియా టెస్ట్ ప్లేయర్‌కు కూడా లక్కీ ఛాన్స్ దక్కింది. ఇంగ్లాండ్‌లో టీమిండియాను అద్భుతమైన విజయానికి నడిపించిన అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత అప్పగించారు. కొత్త జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఈ జట్టులో చాలా మంది స్టార్ ఆటగాళు ఉన్నారు. భారత జట్టు తరపున టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ జట్టులో చోటు సంపాదించాడు. ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లాండ్‌లో జట్టు చాలా బాగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ 18 ఏళ్ల ఆటగాడిని ఆస్ట్రేలియా పర్యటనకు కూడా కెప్టెన్‌గా నియమించారు. ఇప్పుడు ఆయుష్‌కు మరో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అండర్-19 జట్టు కెప్టెన్, ఓపెనర్ ఆయుష్ మాత్రే ముంబై జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. భారత జట్టు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ 17 మంది సభ్యుల ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు. దీంతో పాటు, అతని సోదరుడు ముషీర్ ఖాన్ కూడా జట్టులో చోటు సంపాదించాడు. ముంబై తరపున 8 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సువేద్ పార్కర్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. బుచ్చి బాబు టోర్నమెంట్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 9 వరకు చెన్నైలో జరుగుతుంది. ఆగస్టు 18న తమిళనాడు డిస్ట్రిక్ట్స్ ఎలెవన్‌తో ఆడటం ద్వారా ముంబై తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు చేసిన ఆయుష్ మాత్రే ఇప్పటివరకు 9 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అతను 16 ఇన్నింగ్స్‌లలో 31.50 సగటుతో 504 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి. దీంతో పాటు, టీమ్ ఇండియాలో తిరిగి అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తున్న సర్ఫరాజ్ ఖాన్ 17 కిలోల బరువు తగ్గాడు. ఈ టోర్నమెంట్‌లో అతను బాగా రాణిస్తాడని భావిస్తున్నారు. దులీప్ ట్రోఫీ కోసం వెస్ట్ జోన్ జట్టులో సర్ఫరాజ్‌ను చేర్చగా, ముషీర్ ఖాన్‌ను ఈ జట్టులో రిజర్వ్ ప్లేయర్‌గా చేర్చారు.

# నిధి అగర్వాల్‌కు ఇష్టమైన ఫుడ్



టాలీవుడ్ ఇండస్ట్రీలో నిధి అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో పాపులర్ అయిన ఈ అందాల తార... ఇటీవల హరిహర వీరమల్లు సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. త్వరలోనే ప్రభాస్ నటిస్తున్న రాజా సాబ్ సినిమాతో కూడా మరోసారి మెరువనుంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తి కాగా... డిసెంబర్ లో మూవీ రిలీజ్ కానుంది. అయితే ఇలాంటి నేపథ్యంలో హీరో ప్రభాస్ అలాగే ఆయన పెద్దమ్మ శ్యామల దేవికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పింది హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియోను కూడా పంచుకుంది. తాజాగా ప్రభాస్ ఇంటి నుంచి...కాకినాడలో ఉన్న హీరోయిన్ నిధి అగర్వాల్ కు భోజనం వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ప్రత్యేకంగా.. ఆహారాన్ని వండి మరీ పంపినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆ వెజిటేరియన్ ఆహారాన్ని తింటూ నిధి అగర్వాల్ వీడియో చేశారు. తనకు ఇష్టమైన వెజిటేరియన్ ఆహారాన్ని ప్రభాస్ ఇంటి నుంచి పంపించారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభాస్ అలాగే ఆయన పెద్దమ్మ శ్యామలాదేవికి కృతజ్ఞతలు కూడా తెలిపారు హీరోయిన్ నిధి అగర్వాల్. చివరలో ఫ్లయింగ్ కిస్ లు కూడా ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఇక ప్రభాస్ ఇంటి నుంచి వచ్చిన భోజనం లో పప్పు, సాంబార్, పెరుగు, ఏపీ స్పెషల్ వంటకాలు, స్వీట్స్ ఉన్నాయి.

# దేశం కంటే ఎవరూ గొప్ప కాదు



తరచూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిపోయింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరుదేశాల మధ్య పరిస్థితులు చాలా క్లిష్టంగా మారిన సంగతి తెలిసిందే. ఆ దేశంతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని.. క్రికెట్ విషయంలోనూ కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీ నుంచి భారత ఛాంపియన్స్ వైదొలిగింది. ఇప్పుడు అందరి దృష్టి ఆసియా కప్‌పై పడింది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో భారత్-పాక్ మ్యాచులు జరుగుతాయా?అంటే చెప్పలేని పరిస్థితి. ఈ క్రమంలో దేశం కంటే ఏదీ ముఖ్యం కాదని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ వ్యాఖ్యానించాడు. "ఏది ముఖ్యమో.. ఏది కాదో అర్థం చేసుకోవాల్సిన అవసరం బీసీసీఐకి ఉంది. నా వరకైతే.. కుటుంబాలను వదిలి, జీవితాలను త్యాగం చేస్తూ సరిహద్దుల్లో పోరాడే సైనికులే ముఖ్యం. వారి త్యాగఫలంతోనే మనం ఇలా ఉండగలుగుతున్నాం. దాంతో పోలిస్తే మ్యాచ్ ఆడకపోవడం చాలా చిన్న విషయం. మన ప్రభుత్వ వైఖరి కూడా అలానే ఉంది. సరిహద్దుల్లో సైన్యం పోరాడుతున్న సమయంలో క్రికెట్ ఆడేందుకు వెళ్లడం సమంజసం కాదు. పెద్ద సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. వాటితో పోలిస్తే క్రికెట్ చాలా చిన్న విషయం. ఎప్పుడైనా సరే దేశానికే మొదటి ప్రాధాన్యం" అని హర్భజన్ వెల్లడించాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com